# ట్రూ న్యూస్
తెలుగు దిన పత్రిక

Telangana Hyderabad | Volume:01 Issue: 59 | Monday MAY - 04 2026 | page's: 6 | Rs:4/-
తెలంగాణ హైదరాబాద్ | సంపుటి:01 సంచిక: 59 | సోమవారం 04-05-2026 | పేజీలు : 6 | వెల.రూ. 4.00


## పశ్చిమ బెంగాల్‌లో గెలుపెవరిది?



పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితంపై ఉత్కంఠ నెలకొంది. 2011 నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మరోసారి అధికార పగ్గాలు చేపట్టొచ్చని కొన్ని ఎగ్జిట్ పోల్స్ సంస్థలు అంచనా వేశాయి. గత ఎన్నికల్లో 77 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించిన భారతీయ జనతా పార్టీ బెంగాల్‌లో అధికారంలోకి వస్తుందని మెజారిటీ సర్వేలు అభిప్రాయపడ్డాయి. ఈసారి ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందని మీరనుకుంటున్నారు?

## మ్యాజిక్ డ్రెయిన్స్‌తో పల్లెల్లో సరికొత్త విప్లవం

### ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి. సింధు




మ్యాజిక్ డ్రెయిన్స్ తో పల్లెల్లో పారిశుధ్య విప్లవం తెచ్చారు
గ్రామాల్లో మురుగునీటి సమస్యకు
ఇది చక్కటి పరిష్కార మార్గం
సిమెంటు డ్రెయిన్లతో పోలిస్తే 80 శాతం
నిర్మాణ వ్యయం ఆదా

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పథకంపై ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్ మెడలిస్ట్ పి.వి. సింధు ప్రశంసల జల్లు కురిపించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామీణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన కోసం పవన్ కళ్యాణ్ విప్లవాత్మక ఆలోచనలను అమలు చేస్తున్నారని ఆమె అభిప్రాయపడ్డారు.

## 'మేం సముద్ర దొంగల్లాంటి వాళ్లం'

చర్చలకైనా, యుద్ధానికైనా సిద్ధమే: ఇరాన్





## మస్కట్‌లో చిక్కుకున్న మహిళ.. స్వదేశానికి రప్పించేందుకు పవన్ చర్యలు

హైదరాబాద్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను సీఎం చంద్రబాబు కలిశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న పవన్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లారు. డిప్యూటీ సీఎంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా పవన్ కళ్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

## లైంగిక వేధింపుల కేసులో ప్రొఫెసర్, ల్యాబ్ టెక్నీషియన్‌పై వేటు



## ఆలయ నిర్మాణానికి రూ.2.80 లక్షల విరాళం

వెల్దండ మండలం కొట్ర గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయానికి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్, టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి రూ. 2.80లక్షల విరాళాన్ని అందజేశారు.



## ప్రతి గింజను కేంద్రమే కొనేలా ఒప్పించాలి

చేతనైతే రైతులకు న్యాయం చేయాలని, రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ మేరకు తుమ్మల శనివారం బండి సంజయ్‌కి లేఖ రాశారు. 'మేం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తున్నాం.



రాష్ట్రంలోని రైతులు పండించిన వరితో పాటు ఇతర పంటల్లో ప్రతి గింజను కొనేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారమే రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. కేంద్రం కొనే పంటలలో ఎకరానికి వచ్చే మొత్తం దిగుబడిలో 25% పరిమితి విధిస్తోంది. మిగిలిన పంటను కొనుగోలు చేస్తుంది.

## సింగరేణి చరిత్రలో మైలురాయి.. రామగుండం కోల్ మైన్ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్.!



- 2,194 కోట్ల మెగా ప్రాజెక్టుకు కేంద్ర గ్రీన్ సిగ్నల్
- ఏడాదికి 210 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం
- 5,500 మందికి ఉపాధి భరోసా.. రీజియన్‌కు 25 ఏళ్ల జీవితం
- పర్యావరణహిత టెక్నాలజీతో మైనింగ్.. ఎన్టీపీసీకి ఇంధన బలం

## లక్సెట్టి మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలి: ఎమ్మెల్యే



మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు కోరారు. పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు 80 ఫీట్ల రహదారి వెడల్పును తగ్గించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నెల 6వ తేదీ వరకు రోడ్డు వెడల్పులకు డెడ్‌లైన్. 7వ తేదీ నుంచి మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో కూల్చివేతలు ప్రారంభిస్తామన్నారు.

## కక్ష్యలోకి భారత్ 'దృష్టి'.. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ ఉపగ్రహం

సింగరేణి కాలరీస్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రామగుండం (ఆర్‌జీ) కోల్ మైన్ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ శాఖ నుండి ప్రాథమిక అనుమతులు లభించాయి. సుమారు 2,194.05 కోట్ల భారీ అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు, సింగరేణి చరిత్రలోనే ఒక విప్లవాత్మక అడుగుగా నిలవనుంది. తీయడమే ప్రధాన లక్ష్యంగా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది.



## అమరావతిపై పసలేని ఆరోపణలు చేస్తున్నారు: ప్రత్తిపాటి



# అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రత్న కుమార్

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రత్నకుమార్.**



కొత్తగూడెం మే 3( ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం నందు జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నెంబర్ దీఖ ×ఎ 11/2025 ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాల పైన చర్చించి తీర్మానం చేయడమైనది. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల సంక్షేమం, మరియు ఇతర సమస్యలపై కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా మే 3 వ తేదీన “అంతర్జాతీయ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని” జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. 1991 లో యునెస్కో సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం మేరకు ఈ దినోత్సవాన్ని మే 3 న ప్రతి ఏటా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1993 లో తీర్మానం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా మే 3 న పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గా నిర్వ హించాలని పిలుపు ఇచ్చింది. పత్రికా స్వేచ్ఛకు, భావ ప్రకటనా స్వేచ్ఛ కు నేడు ఎదురవుతున్న సవాళ్లు, ప్రమాదాల గురించి పౌర సమాజానికి, ప్రభుత్వాలకు గుర్తు చేయడం, స్వేచ్ఛా పరిరక్షణకు పోరాడటం, మీడియా సంస్థల పై, సిబ్బంది పై పెరిగి పోతున్న నిర్బంధాలు, దాడులు, హత్యలు, గురించి సమాజం దృష్టిలో పెట్టడం, జర్నలిస్టుల భద్రత పై ప్రత్యేక చట్టం కోసం ఒత్తిడి తేవడం, వృత్తిలో ఆదర్శ ప్రాయ మైన కృషి చేసిన మహనీయులను గౌరవించుకోవడం, విధి నిర్వహణ లో అసువులు బాసిన పాత్రికేయులను స్మరించుకోవడం వంటివి ఈనాటి దినోత్సవం లోని ముఖ్య అంశాలు. వివిధ దేశాలలో పత్రికా స్వేచ్ఛ స్థితి గతుల గురించి ఒక ఇండెక్స్ ను కూడా విడుదల చేస్తారు. మే 3 కోసం ప్రతి ఏటా యునెస్కో ఒక థీమ్ ను ప్రకటిస్తుంది. ఈ దినోత్సవానికి సంబంధించిన అంతర్జాతీయ స్థాయి కార్య క్రమం మే1 నుండి 3 వరకూ ఇథియోపియా రాజధాని అడిస్ అబాబా లో జరుగుతోంది. జర్నలిజం లో విశేష కృషి చేసిన వ్యక్తికి గాని, సంస్థకు గానీ అవార్డ్ ను యునెస్కో అంద చేస్తుంది. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను స్థాపించిన నవంబర్ 16 ను జాతీయ పత్రికా దినోత్సవంగా మన దేశం లో ప్రెస్ కౌన్సిల్ పిలుపు మేరకు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో పాదమైన పాత్రికేయం స్వేచ్ఛ గా సమాజ శ్రేయస్సు పరిరక్షణలో గౌరవంగా ముందుకు సాగాలని కోరుకుంటూ మిత్రులు అందరికీ “అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ”దినోత్సవ శుభాకాంక్షలు సందర్భంగా పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రత్నకుమార్, జిల్లా కార్యదర్శి సతీష్ ట్రెజరర్ గోపి, జిల్లా కమిటీ సభ్యులు బరిగెల భూపేష్, సతీష్, నాగయ్య, పోలయ్య కౌశిక్ సందీప్ రాజేశ్వరి రంజిత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ఐదు లారీలు మరియు ఒక జేసీబీ ను సీజ్ చేసిన జిల్లా పోలీసులు




అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం ఉదయం ఐదు లారీలు,ఒక జేసిబీ ను జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగింది. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలను,దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ,బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలు మరియు ఒక జెసీబీను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత శాఖాధికారులతో సమన్వయం పాటిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# గుడెప్పాడ్ జంక్షన్ లో చలివేంద్రం



వరసిద్ధు వాటర్ ప్లాంట్ కామారం వారి మొదటి వార్షికోత్సవం సందర్భంగా గుడెప్పాడ్ జంక్షన్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుడెప్పాడ్ మరియు కామారం గ్రామ సర్పంచులు పరికి రమేష్ బాబు,తోట కుమారస్వామి పాల్గొని ప్రారంభించడం జరిగింది. అనంతరం గుడెప్పాడ్ సర్పంచ్ పరికి రమేష్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలని ఆలోచన రావడం అభినందించదగ్గ విషయమని, ఇంతటి మండు టెండల్లో ప్రయాణికుల సౌకర్యార్థం వరసిద్ధు వాటర్ ప్లాంట్ వారు చలివేంద్రం ఏర్పాటు మంచి విషయం అని కొనియాడారు కామారం గ్రామ సర్పంచ్ తోట కుమారస్వామి మాట్లాడుతూ గుడెప్పాడ్ జంక్షన్ లో రోజు వేల మంది ప్రయాణికుల ప్రయాణిస్తారని వారి దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం పెట్టడం మంచి ఆలోచన అని చెప్పడం జరిగింది. అనంతరం వరసిద్ధు వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బూర వరుణ్ గౌడ్ మరియు చందు గౌడ్ మాట్లాడుతూ గుడెప్పాడ్ గ్రామపంచాయతీ వారి సహకారంతోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తూ మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలపడం జరిగింది ప్రయాణికులు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు చల్లటి నీళ్లు తాగుతూ సంతోషం వ్యక్తం చేశారు

# పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపనతో యాడారం లో వేడుకల సందడి..



కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని యాడారం గ్రామంలో శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నూతనంగా ఏర్పాటు చేసి, అంగరంగ వైభవంగా పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాడారం ముదిరాజ్ సదర్ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాల ఊరేగింపు, ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ఠ, హోమం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఒగ్గు కళాకారుల చేత ఒగ్గు కథ కార్యక్రమం కూడా నిర్వహించబడనుంది. తదుపరి రోజు పోచమ్మ బోనాలు, మరుసటి రోజు పెద్దమ్మ బోనాలు నిర్వహించడంతో పాటు, అనంతరం శ్రీ పెద్దమ్మ-పెద్దరాజుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరపనున్నట్లు తెలిపారు. కార్యక్రమం ముగింపులో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పుణ్యకార్యక్రమాలను విజయవంతం చేయడానికి మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని యాడారం ముదిరాజ్ సదర్ సంఘం తరపున ఆహ్వానం తెలిపారు. శ్రీ వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పండగను ఘనంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.
1

# పాల్వంచ సంజయ్ నగర్ లోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ దాసాంజనేయ స్వామి జీవధ్వజ (ధ్వజస్తంభం), శిఖరయంత్రం ప్రతిష్టా మహోత్సవం పూజా మహోత్సవాలు.

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల.**



పాల్వంచ పట్టణ పరిధిలోని 48వ డివిజన్ సంజయ్ నగర్ లో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీ దాసాంజనేయ స్వామి జీవధ్వజ (ధ్వజస్తంభం), శిఖరయంత్ర ప్రతిష్ట, దాసాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాంచరాత్రాగమ పండితులు శ్రీ కందాళ సింహాద్రి ఆనంద కుమారాచార్యులు ఆధ్వర్యంలో కుంభ ప్రోషణ, ప్రాణ ప్రతిష్ట, కుంభ, గో, జ్వాల, దర్పణ, కన్యా దర్శనాదులు, ప్రథమ దర్శనము వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారాముల తిరుకళ్యాణ మహోత్సవము నిర్వహించారు. మహా అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు.?ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్, మాజీ జడ్పీటీసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, గ్రామ పెద్దలు కంచర్ల బాలకృష్ణ, బుడగం సునీల్ , గాజుల సుధాకర్, దొనికెన రాము, బొల్లం రఘు తదితరులు పాల్గొన్నారు.


# వ్యక్తి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది



పెబ్బేరు మండలం తోమాలపల్లి దగ్గర ఉన్న జూరాల కాలువలో ఆదివారం రోజు మహారాష్ట్ర లాతూర్ కు చెందిన హర్షద్ 21 సంవత్సరాలు హర్షద్ ఫ్యామిలీ లాతూర్ నుండి తిరుపతి వెళ్లి తిరిగి వస్తుండగా తోమాలపల్లి దగ్గర జూరాల కాల్వ దగ్గర వాళ్ళ ఫ్యామిలీ వంటలు చేసుకుంటూ ఉండగా హర్షద్అనే వ్యక్తి అక్కడ కాల్వ దగ్గరికి వెళ్ళాడు వెంటనే ఫీర్స్ వచ్చి అతను కాల్వలో పడిపోయాడు కాల్వలో బుడుగలు రావడం చూసి ఏదో కాల్వ లోపల కదులు తుందని ఒక అతను చూసి 108 కు సమాచారం ఇవ్వడం జరిగింది. 108 సిబ్బంది ఖాజా మరియు మాసుశీబాబా అక్కడికి హుటాహుటిన చేరుకున్నారు 108 సిబ్బంది అతను తల్లడిల్లడం చూసి కాలువలోకి దిగి రిస్కు తీసుకొని అక్కడ ఎక్కడానికి కూడా రాని పరిస్థితిలో అతనిని 300 మీటర్లు నీటిలో ఎత్తుకెళ్లి గడ్డకు చేర్చి అతని పరిస్థితి కొంచెం క్రిటికల్ గా ఉండడంతో వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు 108 సేవలను హర్షత్ ఫ్యామిలీ కొనియాడారు

# మార్కెట్ యార్డులో సీసీ బెడ్డు లేక, సకాలంలో బ్యాగులు ఇవ్వక అవస్థలు పడుతున్నారైతులు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ .దేశ నాయక్**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లోని మార్కెట్ యార్డ్ లో సీసీ బెడ్ లేక ధాన్యం ఆరేయడానికి రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వా.దేశ్యానాయక్.. ఆరోపించారు. ఈరోజు సిపిఎం పార్టీ తరపున అచ్చంపేట లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ రైతులతో మాట్లాడిన సిపిఎం బృందానికి రైతులు వారి యొక్క బాధలను వెల్లడించారు. ధాన్యం తెచ్చి మూడు రోజులైనా ఎవరు పట్టించుకోవడంలేదని, సరిపడా బ్యాగులు ఇవ్వక స్వయంగా మేమే కొని తెచ్చుకున్నమ్మని, సిసి బెడ్డు లేదు ఆరేసిన ధాన్యం సగం మట్టిలో కలిసిపోతుంది అని రైతులు వాపోయారు. కనీసం తాగడానికి మంచి నీళ్లు దొరకడం లేదని, మహిళా రైతులకు టాయిలెట్స్. లేవని, అన్నారు. ప్రభుత్వం పేరుకు మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, సౌకర్యాలు కల్పించడం మర్చిపోయారనీ ఆరోపించారు. రైతులను పట్టించుకోకపోతే తరుపున ఆందోళనచేయడానికి సిపిఎం పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్.వెంకటయ్య, రైతు సంఘం నాయకులు జి పర్వతాలు, వాల్య నాయక్ పాల్గొన్నారు.

# ఆత్మకూరుకు కాంగ్రెస్‌లో గౌరవ స్థానం

**రేవూరి రణధీర్ రెడ్డి హన్మకొండ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక**



ఆత్మకూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు రేవూరి రణధీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో కీలక గౌరవం దక్కింది. హన్మకొండ కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియామకం పొందడం గ్రామానికి గర్వకారణంగా మారింది. ఈ నియామకంతో ఆత్మకూరు ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. స్థానికులు, పార్టీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రణధీర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు, అలాగే డీసీసీ అధ్యక్షులులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ కోసం మరింత కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ

**సీసీఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలి... రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం టీజీ సిపిఎస్ఈయు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలి, ఓపిఎస్ ను పునరుద్దించడం తో పాటు సీపీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వచ్చినట్లు తెలిపారు.ఆదివారం టీజీ సీపీఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి మాట్లాడుతూ సీఎంఓ పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ,రాష్ట్ర ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులతో సిఎం రేవంత్ రెడ్డి భేటీ అయినట్లు తెలిపారు.ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారన్నారు. సిపిఎస్ ఉద్యోగుల తరపున టిజీ సిపిఎస్ఈ యు రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, టీజీఈ జెఏసి చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జాక్ నాయకులు పాల్గొన్నట్లు వెల్లడించారు.సిపిఎస్ రద్దు చేయాలని ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరుతూ పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించినట్లు తెలిపారు.పదవీవిరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగుల పిఆర్ఏఎన్ అకౌంట్ లో ఫైనల్ పేమెంట్ సెటిల్మెంట్ జరగకపోవడం తో వారికి రావాల్సిన పెన్షన్ బెనిఫిట్స్ మరియు పెన్షన్ రావడం లేదని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ సకాలం లో చెల్లించుట గురించుట గూర్చి వివరించినట్లు వెల్లడించారు. సీపీఎస్



ఉద్యోగులకు కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10 శాతం సీపీఎస్ కాంట్రిబ్యూషన్ ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14 శాతం కు పెంచుట గురించి వివరించడం తో వివిధ డిమాండ్ల తో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్ర లలో సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించారని విషయాన్ని తెలిపినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో టీజీ సిపిఎస్ఈ యు గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్ లు పాల్గొన్నట్లు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజకీయ నాయకులు

**ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట శాసనసభ్యులు యశ్వంత్ వివాహ వేడుకలు హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. గౌరవ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ఈ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు.వివాహ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,రాజకీయ ప్రముఖులు పాల్గొని వంశీకృష్ణ ఆతిథ్యం స్వీకరించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. మరియు అచ్చంపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఏ విధంగా 6 వ తేదీన తన స్వగ్రామమైన అమ్రాబాద్ మండలం ఎల్మపల్లి గ్రామంలో తన కుమారుడి రిసెప్షన్ వేడుకలు నిర్వహించనున్నారని నియోజకవర్గం లోని ప్రతి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన వెల్లడించారు.

# చరిష్మా నూతన వస్త్ర పుష్పాలంకరణలో మడే పూర్ణిమ బిక్షపతి దంపతులు

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**

చిన్నారి చరిష్మా కి నూతన వస్త్ర పుష్పాలంకరణ చేసి ఆశీర్వదించిన మడే పూర్ణిమ బిక్షపతి దంపతులు ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి గ్రామంలో ఆదివారం నాడు పోడెం శ్రీనివాసరావు సావిత్రమ్మ దంపతుల కుమార్తె చిన్నారి చరిష్మా కి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమము ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా కాంగ్రెస్



నాయకురాలు మడే పూర్ణిమ ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి హాజరైనారు మడే పూర్ణిమ చిన్నారిని చక్కగా నూతన వస్త్ర పుష్పాలతో అలంకరించి నిండు మనసుతో దంపతులు ఇద్దరు ఆశీర్వదించినారు చిన్నారి చరిష్మా తన విద్యాభ్యాసాన్ని చాలా శ్రద్ధతో వినయ విధేయతలతో కొనసాగిస్తుందని తాను చదువులో ముందు ఉంటూ తల్లిదండ్రులను ఎంతో గర్వంగా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెడుతుందని సమాజంలో ఉన్నత స్థానంలో తల్లిదండ్రులను నిలపడమే కాకుండా తాను భవిష్యత్తులో చక్కటి ప్రతిభను కనపరుస్తూ ఉన్నత విద్యావంతురాలై ఈ దేశానికి గొప్ప సేవ చేసే స్థాయిలో ఎదగాలని నిండు మనసుతో ఆశీర్వదించినారు వీరితోపాటు మంగపేట మండలం విద్యాశాఖ అధికారి పోదాం మేనక నరసింహసాగర్ మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు ప్రధానోపాధ్యాయులు బోధ బోయిన నర్సింగరావు మొదలగువారు పాల్గొన్నారు.

# అనాధలుగా మారిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన గురువు

**ఉప్పరి బాలరాజు.. ప్రిన్సిపాల్ - న్యూ మూన్ స్కూల్ - వెల్టూర్(మన నల్లమల రైతు వేదిక గ్రూప్ సభ్యులు)**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం వెల్టూరు గ్రామంలో నీటి గుంతలు పడిపోయిన తన కూతురిని కాపాడబోయి మృతి చెందిన తల్లి నీ కోల్పోయిన తన విద్యార్థులకు, అపద కాలంలో అమ్మ, నాన్న కోల్పోయి అనాథలుగా మిగిలిపోయిన తన పాఠశాల విద్యార్థులకు,గురువే దైవంగా, మీకు నేనున్నా అంటూ చిన్నారుల భవిష్యత్తు కోసం, వెల్టూర్ గ్రామస్తులను అందరిని కలుపుకొని, తెలిసిన అన్ని సోషల్ మీడియా వేదికగా తన విద్యార్థుల కోసం ఏకధాటిగా కష్టపడుతూ గడిచిన 24 గంటల అనంతరం ఇప్పటి వరకూ జమ చేసిన మొత్తం... మన నల్లమల రైతు వేదిక గ్రూప్ సభ్యుల దాతల చేయూతను కలుపుకొని 20,000 o1,20,300 = 1,40,300 అక్షరాల ఒక లక్ష నలభై వేల మూడు వందల రూపాయలు ఆర్థిక సహాయం అందించాడు. అనాధాలుగా మారినా తన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఉప్పరి బాలరాజు కి నల్లమల రైతు వేదిక గ్రూప్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం: కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా మంజూరు అయినా మెట్పల్లి పట్టణంలో ని ఇంద్ర నగర్ లో నూతన ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇంతకుముందు కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా జువ్వాడి. నర్సింగరావు మాట్లాడుతూ పేదల సొంతింటి కలలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ప్రభుత్వానికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ వైస్



చైర్మన్ కోరుట్ల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మునిసిపల్ కౌన్సిలర్ లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అచ్చంపేట పట్టణంలో ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాల నిర్వహణ**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఐఎన్టీయూసీ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 79 వ సంవత్సరం పూర్తి చేసుకుని 80 సంవత్సరాల్లో అడుగుపెట్టిన ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవాన్ని ఐఎన్టియుసి జండా ఆవిష్కరణ కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి గారి నాయకత్వంలో అచ్చంపేట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్




గారి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గారి సూచన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడుకాశన్న యాదవ్, ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు మౌలానా ,ఉప్పునుంతల మండల్ అధ్యక్షులు రామచంద్రయ్య, తాలూకా సహాయ కార్యదర్శి శ్రీరాం నాయక్, ఉప్పునుంతల మండల్ సహాయ కార్యదర్శి కాసిం, రఘు, రాజు, మహేష్, వెంకటేష్, ఉస్మాన్, తాలూకా సహాయ కార్యదర్శి మాస్కుల మల్లేష్ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# సర్పంచ్ మహేశ్వరి రాజు ముందడుగు

- బీరన్న దేవాలయం వద్ద బోరు ఏర్పాటు
- ఆత్మకూరులో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు



గ్రామాభివృద్ధి పట్ల తన కట్టుబాటును మరోసారి చాటుతూ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆత్మకూరు బీరన్న దేవాలయం సమీపంలో గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోరు ఏర్పాటు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో నీటి కొరత సమస్యను గుర్తించిన మహేశ్వరి రాజు, వెంటనే స్పందించి పాలకవర్గంతో కలిసి ఈ పనిని చేపట్టడం విశేషం. ఆమె నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్థుల్లో విశేష సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మహేశ్వరి రాజు మాట్లాడుతూ, "ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు కల్పించడం మా బాధ్యత. నీటి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఇలాంటి చర్యలు కొనసాగిస్తాం" అని తెలిపారు. గ్రామ ప్రజలు సర్పంచ్ చొరవను అభినందిస్తూ, అభివృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్పునుంతల మండలంలోని శివాలయం కోనేరును డంపింగ్ యార్డ్ గా మార్చిన వైనం

- అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలోని శివాలయం ఉత్తర వైపునున్న కోనేరును డంపింగ్ యార్డ్ గా మార్చడం జరిగింది. కోనేరులో గ్రామంలోని చెత్తను తీసుకువచ్చి వేయడం వల్ల దుర్వాసన రావడంతో ఆలయ చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పట్టణ కేంద్రంలోని మరియు చికెన్ సెంటర్ నుండి కోళ్ల చెత్త, జంతు కళేబరాలు మరియు చనిపోయిన వారి దుస్తులు పరుపులు అదేవిధంగా ఆస్పత్రిలో వాడేటటువంటి అన్ని రకాల వ్యర్థ పదార్థాలను కోనేరులో వేసి డంపింగ్ యార్డ్ గా మార్చడం జరిగింది. కాల్చివేయడం జరుగుతుంది. ఈ తరుణంలో ఆ డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే దుర్వాసన వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న మూగజీవులు రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కూడా ఎలాంటి ఫలితం లేదంటూ చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక అయిన అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు చేయించిన సర్పంచ్, లయన్ జీరెడ్డి మహేందర్ రెడ్డి



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లో తేది 03/05/2026 ఆదివారం రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాంపల్లి విజన్ సెంటర్ ద్వారా సర్పంచ్ లయన్ జి రెడ్డి మహేందర్ రెడ్డి (కొత్తపేట )గ్రామపంచాయతీ సహాయ సహకారంతో గ్రామంలో 38 మందికి ఉచిత కంటి పరీక్షలు చేయగా వారిలో 14 మందికి కంటిలో( క్యాట్రాక్ట్ ) లోపాలను గుర్తించి ఉచిత ఆపరేషన్ కోసం రేకుర్తి ఐ హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ కే సత్యనారాయణ రావు. ట్రెజరర్ లయన్ జి రెడ్డి మహేందర్ రెడ్డి. విజన్ సెంటర్ ఇన్చార్జ లయన్ డాక్టర్ సంతోష్ కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మేము సైతం ఫౌండేషన్ దమ్మపేట

- 144వ రోజు అన్నదాన కార్యక్రమం




దాతలు-(నమస్తే ఇందూర్,రిపోర్టర్) రాయల పోలయ్యడసుహాసినిల పెళ్లిరోజు సందర్భంగా 03/5/26 దాతలు...(అశ్వారావుపేట) రిపోర్టర్ రాయల పోలయ్యడ సుహాసినిల పెళ్లిరోజు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో యాచుకులకు,పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది,వారికీ మేము సైతం ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు దాతలు ఎవరైనా పేదలకు అన్నదానం నిర్వహించాలి అనుకునేవారు ఉంటే స్పందించగలరు పాత సత్యసాయిబాబా మందిరం ఎదురుగా,బస్టాండ్ పక్కన మెయిన్ రోడ్డు దమ్మపేట..తంబళ్ల రవి 9542823871

# కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి. నర్సింగ్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన మెట్పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి నూతన మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న శ్రీనివాస్ గౌడ్ ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి. నర్సింగరావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేసిన శ్రీనివాస్ గౌడ్

# మారుతి మాలధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ.



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ని శ్రీ రామ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో మారుతి మాలధారణ స్వాములకు ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు గండ్ర ప్రతాప్ రావు ఆధ్వర్యంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు గౌడ్ మురళీ గౌడ్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్,వార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్,వెళగందుల సంతోష్,జూపాక కిరణ్,మారుతి మాలధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగళ్ళ (గశీడి) ముత్యాలమ్మ మరియు శ్రీ కనకదుర్గ అమ్మ వార్ల తిరునాళ్ళ మహోత్సవం లో పాల్గొన్నా జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం



అశ్వారావుపేట(నియోజకవర్గం),దమ్మపేట(మండలం),గండుగులపల్లి((గామం)లో గుట్ట పైన వెంచెసి ఉన్నా ఆది పరశక్తులు శ్రీ నాగళ్ల (గశీడీ)ముత్యాలమ్మ మరియు శ్రీ కనకదుర్గా అమ్మవార్ల తిరునాళ్ళ మహోత్సవంలో కమిటీ వారి ఆహ్వానం మేరకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆశీర్వాచాలు తీసుకోని ,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం సోయం వీరభద్రం గారు మట్లడుతు అమ్మ వార్ల దివ్య అసిస్సులు ప్రజలంధరి పైన ఉండాలి పాడిపంటలు తో,సుఖ సంతోషాలతో నిండు గా వర్ధిల్లాలి అని జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం గారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు ఎర్ర వసంతరావు,ఎలికే శ్రీను,అశ్వరావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడే.వీరస్వామి తధితరులు పాల్గొన్నారు

# కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన కోరుట్ల నూతన సిఐ కె. లక్ష్మీనారాయణ



జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల సిఐగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న కె. లక్ష్మీనారాయణ ఆదివారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి. నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన కోరుట్ల నూతన సిఐ కె. లక్ష్మీనారాయణ

# నంచర్లలో చలివేంద్రం ప్రారంభం



అప్పాల లక్ష్మయ్య మల్లవ్వ మరియు సాయిళ్ళ బాలమల్లు గార్ల జ్ఞాపకార్థం వారి కూతురు అప్పాల మ్మంగా (సాయిళ్ళ లావణ్య)లు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ముందు చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈ చలివేంద్రాన్ని స్థానిక సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ లు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమెకు వారు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి వార్డ్ సభ్యులు సెల్కమ్ మహేందర్ మ్యాక రాయమల్లు మరియు లింగంపల్లి లచ్చయ్య లక్ష్మీకాంతం సురేష్ లక్ష్మణ్ విష్ణు బాబు శ్రీలత సారయ్య తదితరులు పాల్గొన్నారు

# నేనే కీలకం కానక్కర్లేదు - రుక్మిణీ వసంత్



ప్రతిసారి తను పోషించే పాత్ర.. కథను ముందుకు నడిపించేదిగా ఉండాల్సిన అవసరం లేదని అంటోంది అందాల తార రుక్మిణీ వసంత్. అందం, అభినయంతో పాటు వైవిధ్యమైన కథలతో కుర్రకారుని కట్టిపడేస్తున్న భామ ఈమె. గతేడాది 'కాంతార: చాప్టర్ 1' లాంటి మంచి హిట్‌ను తన ఖాతాలో వేసుకొని ఈ ఏడాది మరిన్ని అదిరిపోయే కథలతో తెరపై మెరవడానికి సిద్ధమవుతోంది. ప్రస్తుతం 'టాక్సిక్'తో బిజీగా ఉన్న ఈ నాయిక.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన సినీ ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. "నేను సినిమాల్ని కేవలం ఒక్క అంశంపైనే ఆధారపడి ఎంపిక చేసుకోను. ఎన్నో విషయాల్ని పరిగణనలోకి తీసుకొని.. సమగ్రమైన నిర్ణయం తీసుకుంటాను. ఇందులో మొదటి అంశం కథ. అంటే మనం చెప్పబోయే కథ ప్రేక్షకులకు మరో ప్రపంచాన్ని పరిచయం చేసేలా ఉండాలి. నేను ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే మరో అంశం నేను పోషించే పాత్ర.. అది ప్రయాణించే తీరు. అలాగని కథనానికి సంబంధించిన ప్రతి సందర్భంలోనూ నేను నటించే పాత్రనే కీలకంగా ఉండాలనే నియమాలు లేవు. కానీ ఆ పాత్రలో నటించాకా నాకు మరో మంచి అవకాశం రావాలి".



అప్పుడే నిరూపించుకునే అవకాశం

"కాంతార 2'లో నటించడానికి ముఖ్య కారణం.. ఆ సినిమా ప్రపంచమే ప్రధాన ఆకర్షణగా కనిపించింది. మొదటి భాగం సాధించిన విజయాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్నాను. దీంతో పాటు ఈ సినిమాను దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు అద్భుతంగా ఆదరించారు. కరవల్లి ప్రాంతానికి చెందిన ఆ ఆకర్షణీయమైన, వినూత్నమైన సంస్కృతి గురించి తెలుసుకుంటున్నప్పుడు ప్రజలు ఎంతగానో మంత్రముగ్ధులయ్యారు. ఆ ప్రపంచంలో, ఆ పౌరాణిక సృష్టిలో భాగం కావడం నా అదృష్టం. మరోవైపు ఇలాంటి సాంస్కృతిక మూలాలున్న ప్రాజెక్టులలో నటిస్తే మనమేంటో నిరూపించుకునే అవకాశం వస్తుంది".

మొదట్లో కొంచెం భయమే

"అగ్రతారలతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆరంభ క్షణాలు కాస్త ఉక్కిరిబిక్కిరి చేసేలా ఉంటాయి. భయంగానూ ఉంటుంది. నేను 'టాక్సిక్' కోసం యశ్‌ను మొదటిసారి కలిసినప్పుడు ఆయన చేసిన అద్భుతమైన సినిమాలు, కృషి తాలూకూ గొప్ప వారసత్వాన్ని మనసులో మోసుకుంటూనే ఆ గదిలోకి అడుగుపెట్టాను. ఆయన సినిమాలు చూస్తూ పెరిగాను కాబట్టి.. వాటన్నింటి గురించి నాకు పూర్తి అవగాహన ఉంది. కానీ అలాంటి తారలు వారు సృష్టించిన రికార్డులు, గౌరవాల్ని మనసులో పెట్టుకోకుండా ప్రతి సినిమాకు కొత్తగా, సహాయ నటులకు స్ఫూర్తిగా ఉండేలా పనిచేస్తారు. అలాగే వారితో పనిచేయడం ద్వారా ఎంతో విలువైన విషయాలను నేర్చుకునే అవకాశం లభిస్తుంది. పెద్ద తారలతో పనిచేయడంలో ఉన్న ప్రత్యేకత అదే. వారు తమ వృత్తిలో ఎంత బాధ్యతగా ఉంటున్నారో గమనించే అవకాశం వస్తుంది".

అది నా అదృష్టం

"చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే అగ్రతారలతో కలిసి పనిచేసే అవకాశం రావడం ఉత్సాహంగా అనిపిస్తుంది. ముఖ్యంగా ఇతరులకు అవకాశాలు కల్పించే వ్యక్తులతో వర్క్ చేయడం నా అదృష్టం. నేను కలిసి పనిచేసే ప్రతి హీరో ఏదో ఒక విషయంలో తమదైన ప్రత్యేకతను కలిగి ఉంటారని నాకు తెలుసు. వారు మీ ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం ఇస్తారు. 'కాంతార 2' సెట్‌లో రిషబ్ శెట్టి చాలా ప్రోత్సాహకరంగా ఉండేవారు".

## ఆస్కార్ అవార్డుల్లో సరికొత్త నిబంధనలు
### టాలెంట్‌ను ప్రోత్సహించే విధంగా మార్పులు



ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల 99వ ఎడిషన్ కోసం అకాడమీ సరికొత్త నిబంధనలను తీసుకువచ్చింది. 2027 ఆస్కార్ అవార్డులకు సంబంధించి అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ యాక్టింగ్, అంతర్జాతీయ సినిమాలు, సాంకేతిక విభాగాల్లో కీలక మార్పులు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒకే నటుడు ఒకే జాబితాలో రెండు వేరువేరు సినిమాలకు నామినేట్ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ నటీనటులు ఒక విభాగంలో ఒక సినిమాకు మాత్రమే నామినేట్ అయ్యే అవకాశం ఉండేది. దీనివల్ల టాలెంట్ ఉన్న నటులు ఒకే ఏడాది ఎన్ని చిత్రాల్లో గొప్ప ప్రదర్శనలు ఇచ్చినా, ఏదో ఒకదానితోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఇకపై ఈ నిబంధనను తొలగించి ఎన్ని సినిమాలకు అయినా నామినేట్ చేసుకునే అవకాశాన్ని అకాడమీ కల్పించింది. అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో కూడా అకాడమీ కీలక మార్పులు చేసింది. ఒక దేశం నుంచి ఇప్పుడు ఒకటి కంటే ఎక్కువ సినిమాలు నామినేషన్లకు అర్హత సాధించొచ్చు. అలాగే, కేన్స్ లాంటి ప్రముఖ అంతర్జాతీయ చలనచిత్ర వేడుకల్లో అగ్ర పురస్కారాలు అందుకున్న సినిమాలు నేరుగా ఆస్కార్ బరిలో పోటీపడే అవకాశాన్ని కూడా అకాడమీ కల్పించింది. మరోవైపు అంతర్జాతీయ సినిమా కేటగిరీలో ట్రోఫీపై దేశం పేరుతో పాటు దర్శకుడి పేరును కూడా ముద్రించనున్నారు. సినిమా రంగంలో పెరుగుతున్న కృత్రిమ మేధ వినియోగంపై అకాడమీ కఠిన నిర్ణయం తీసుకుంది. రైటింగ్ (స్క్రీన్‌ప్లే) విభాగంలో రచయితలు రాసిన కథలను మాత్రమే పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపింది. ఏఐ సహాయంతో రాసిన వాటిని అనుమతించబోమని వెల్లడించింది. యాక్టింగ్‌లో కూడా కృత్రిమ మేధతో సృష్టించిన సీన్స్, మార్పులు చేసిన ప్రదర్శనలను అంగీకరించబోమని స్పష్టం చేసింది (ంఇజీటఃపా ఃజీనిబ ంఎ). నటీనటులు నేరుగా చేసిన ప్రదర్శనలకే అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈ నిబంధనలు అమలుకానున్నాయి. 99వ ఆస్కార్ అవార్డుల వేడుక మార్చి 14న లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరగనుంది.

## 94 ఏళ్ల వయసులో సింగీతం మెగాఫోన్
### సింగ్ గీతం మూవీతో మళ్లీ సత్తా చాటేందుకు రెడీ

భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

సోషల్ మీడియా వివాదం



## అవమానాలు నాకేం కొత్త కాదు.. నా పోరాటం ఆపను: రష్మీ

జంతువుల హింసపై గళం విప్పిన యాంకర్‌కు ట్రోల్స్.. స్ట్రాంగ్ కౌంటర్

ఇంటర్నెట్ డెస్క్

తాను ఏ మతానికి, ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకం కాదని.. జంతువులపై జరుగుతున్న క్రూరత్వానికి వ్యతిరేకంగా మాట్లాడఱ్తున్నానని ప్రముఖ యాంకర్ రష్మీ గౌతమ్ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తనపై వస్తున్న ట్రోల్స్. విమర్శలకు ఎక్స్ వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

వైకాపా నేత ప్రదీప్ చిం చేసన వ్యాఖ్యలపై ఆమె స్పందిస్తూ.. విమర్శలు ఎదుర్కోవడం తనకు కొత్తేమీ కాదని, గతంలోనూ అనేక సందర్భాల్లో తాను వేధింపులను గురయ్యానని తెలిపారు.

### నన్ను తిట్టడం కొత్త కాదు

"ఇదాంటి అవమానాలు వినడం నాకు మొదటసారి కాదు. నా పోషల్ మీడియా ప్రొఫైల్ మొత్తం గనుని స్తే.. పండుగల సమయాలో జరిగే జంతుబలిపై కూడా నేను నా గళాన్ని వినిపిస్తూనే ఉస్నాను. అప్పుడు కూడా నన్ను తిట్టారు.

- చివరికి గణపతికి గజమాల వేసే క్రమంలో అంకుశంతో ఏనుగు చద్వాన్ని చేలుస్తుంటే దానిపై ప్రశ్నంచినందుకు నన్ను దేశద్రోహి అని పిలిచారు.
- జంతువులపై జరిగే హింస విషయంలో ప్రజలు ఒక అంశాన్ని మరోదానితో పోలుస్తూ కాలక్షేపం చేస్తున్నాదే తప్ప, పరిష్కారం గురించి ఆలోచించడం లేదు.

### జంతు హింసపై నా గళం ఆగదు

జంతువులపై జరుగుతున్న హింపై నేను ఎన్నోసార్లు మాట్లాడాను. భవిష్యత్తులోనూ నా గళాన్ని వినిపిస్తూనే ఉంటాను. సమస్య ఏంటంటే.. ఒక విషయం గురించి మాట్లాడితే ప్రజలు మరోక విషయాన్ని ముందుకు తీస్తారు. కేవలం పోలికలు చూదుదిడం వల్లి తప్ప ఈ హింసను ఆపడానికి ఎవదూ ముందుకురావడం లేదు.

### జంతు సంక్షేమం కోసం పని చేసే వారికే మద్దతు

నేను ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. ఏ పార్టీ అయితే జంతు సంక్షేమం కోసం కృషి చేస్తుందో.. నేను ఆ పార్టీకి బహిరంగంగా మద్దతు ఇస్తాను.



"సమస్యను పరిష్కరించే దిశగా కాకుండా పోలికలతో కాలక్షేపం చేస్తున్నాదు. జంతువులపై హింసను ఆపే ఆలోచన రావాలి.

### అసలేం జరిగిందంటే..



వైకాపా నేత భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి ఇంధన ధరల పెరుగుదలకు నిరసనగా ఇటీవల ర్యాలీ చేశారు. ఆటోను ఎడ్ల బండిపై పెట్టి ర్యాలీ చేయడంపై రష్మీ స్పందిస్తూ..

- రాజకీయ నిరసనల కోసం జంతువులను హింసించడం సరియాదన్నారు.
- కేవలం ప్రచారం కోసం జంతువులపై క్రూరత్వం చూపడం సేయమైన చర్య అని వెల్పోన్నాదు.

దీంతో ఆమెపై సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. వైకాపా నేత ప్రదీప్ చింత సహా పలువురు నేతలు ఆమెపై విమర్శలు గుప్పించారు.

### హైలైట్స్

- జంతు హింసపై రష్మీ గళం
- సోషల్ మీడియాలో తీవ్ర ట్రోలింగ్
- రాజకీయ నిరసనల్లో జంతువుల వినియోగంపై విమర్శ
- "నా పోరాటం ఆగదు" అని స్పష్టం

"జంతువులు కూడా మనలాగే జీవులు. వాళ్లకు నొప్పి ఉంటుంది, బాధ ఉంటుంది. వాళ్లకు గౌరవంతో జీవించే హక్కు ఉంది." – రష్మీ గౌతమ్